# సాయిసుధ

నిత్యపారాయణ గ్రంథం



సూరపరాజు రాధాకృష్ణమూర్తి

ఓం నమో భగవతే సాయినాథాయ

# సాయిసుధ

(నిత్యపారాయణ గ్రంథం)

సూరపరాజు రాధాకృష్ణమూర్తి

**సాయిసుధ**

**సూరపరాజు రాధాకృష్ణమూర్తి**

ప్రథమ ముద్రణ: మే, 2012

ప్రతులు : 1000

ప్రచురణ : జనని, హైదరాబాదు

ప్రతులకు : **డా॥ ఎస్. రమాదేవి**
10-30/5, కౌండిన్యహోమ్స్, గోఖలేనగర్,
రామాంతపూర్, హైదరాబాద్ - 500 013.
ఫోన్ : 9959652642, 27032468
మరియు
అన్ని ప్రముఖ పుస్తక కేంద్రాలలో

డిటిపి : **సమంత గ్రాఫిక్స్**
ఎస్.ఆర్.టి. 8,
జవహర్‌నగర్, హైదరాబాద్ - 500 080.
ఫోన్ : 27670198

ముద్రణ : **శ్రీ కళాంజలి గ్రాఫిక్స్**
హైదరాబాద్ - 500 029.
ఫోన్ : 65599831

వెల :

# శ్రీ సాయినాథాష్టకమ్

ఓం పత్రిగ్రామసముద్భూతం! ద్వారకామాయివాసినం
భక్తాభీష్టప్రదం దేవం సాయినాథం నమామ్యహమ్.

ఓం మహోన్నతకులే జాతం క్షీరాంబుధిసమే శుభే
ద్విజరాజం తమోఘ్నం తం సాయినాథం నమామ్యహమ్.

ఓం జగదుద్ధారణార్థం యో నరరూపధరోవిభుః
యోగినం తం మహాత్మానం సాయినాథం నమామ్యహమ్.

ఓం సాక్షాత్కారంచ యో లేభే స్వాత్మారామో గురోర్ముఖాత్
నిర్మలం మమతాఘ్నం తం సాయినాథం నమామ్యహమ్.

ఓం యస్య దర్శనమాత్రేణ నశ్యంతి వ్యాధికోటయః
సర్వే పాపాః ప్రణశ్యంతి సాయినాథం నమామ్యహమ్.

ఓం నరసింహాదిశిష్యాణాం దదే యోనుగ్రహం గురుః
భవబంధాపహర్తారం సాయినాథం నమామ్యహమ్.

ఓం ధనహీనదరిద్రాన్యః సమదృష్ట్యైవ పశ్యతి
కరుణాసాగరం దేవం సాయినాథం నమామ్యహమ్.

ఓం సమాధిస్థోపి యో భక్త్యా సమభీష్టార్థదానతః
అచింత్యమహిమానం తం సాయినాథం నమామ్యహమ్.

# ప్రాతఃస్మరణమ్

ప్రాతః స్మరామి భవదావశమాంబువృష్టిం
సాయీశ్వరం శిరిడివాస వికుంఠమూర్తిం ।
గోదావరీతట విహారిణమీద్యమీశం
దత్తావతారమనఘం అనఘార్ధదేహమ్ ॥

ప్రాతర్నమామి తిమిరాపహరార్కబింబం
దాక్షిణ్యమూర్తిమధిసేవిత నింబమూలం ।
దాసాయ చేశశృతితత్త్వ మహార్థదం తం
నానాభిమానదమనం వరగీతబోధమ్ ॥

ప్రాతర్భజామి బహుజన్మకృతాఘదాహం
పాదారవింద మకరందమహాప్రవాహం ।
మూర్ధేందు నిస్సృత నిరంతర వారిపూరం
సర్గస్థితి ప్రళయకాల కరావలంబం ॥

శ్రీ గణేశాయ నమః

ఓం నమో భగవతే దత్తాత్రేయాయ

ఓం నమో భగవతే సాయినాథాయ

ఓం నమో భగవతే శ్రీరామావధూతాయ

# 1. గురుకృప

## మానుషజన్మ ప్రయోజనం

మానుషజన్మ దుర్లభమైనది. పురుగుగానో చెట్టుగానో పుట్టగానో పుట్టకుండా మనిషిగా పుట్టడం దైవానుగ్రహం. కాని యీ దుర్లభమైన జన్మను భగవంతుడు నాకు అనుగ్రహించాడు, దీనిని సార్థకం చేసుకోవలె అని తెలుసుకునేలోపలే జన్మ జారిపోతుంది, యిసుకగడియారంలో యిసుక జారినట్లు. ఏమిటి ఫలం మనిషిగా పుట్టినందుకు? మనం ఎక్కడనుండి యీ భూమిపైకి వచ్చామో తెలియదు. ఇక్కడనుండి ఎక్కడకు వెళుతామో తెలియదు. తెలిసింది యీ నడిమి నాటకమే. ఎక్కడినుండి వచ్చామో తెలియక ఎక్కడికి వెళుతున్నామో తెలియక చేసే జీవన ప్రయాణం వ్యర్థం కాదా? చిల్లిజేబులో నుండి చిల్లర పడిపోతే వెనక్కు నడిచి వెదుక్కుంటాడు మనిషి. ఎన్ని ఏండ్లు ఎన్నిజన్మలు జారిపోయినవో? అన్ని లక్షలు యిన్ని కోట్లు ధనం నష్టమై పోయిందని కుంగిపోతాడు మనిషి. ఎన్ని జీవితకాలాలు నష్టమైపోయాయో అని ఎన్నడూ ఒక్కసారికూడా చింతించడు. ఇంతకంటే పెద్దనష్టమేముంటుంది. 'మహతీ వినష్టిః' (గొప్ప నష్టము) అంటుంది కేనోపనిషత్తు.

మనం ఎక్కినబండి ఎక్కడికో వెళుతున్నది, మళ్ళీ బయలుదేరిన చోటుకే వస్తున్నది. మనం బండిలోనే ఉండిపోతున్నాం. ఈ చక్రభ్రమణం నుండి మనకు ముక్తిలేదు. ఎన్నాళ్ళు యిట్లా యీ తిరిగే బండిలో తిరుగుతూ ఉందాం, యిక దిగిపోదాం అన్న ఆలోచన కోరిక కలగడంలేదు. కోరిక కలిగినా ఎట్లా దిగిపోవాలో తెలిపే మహాత్ముడు దొరకవలె.

ఊరకే దొరకడు. మోక్షేచ్ఛ తీవ్రమై యిక యీ భ్రమణం భరించలేను నన్ను యిందులో నుండి బయటపడెయ్యండి అన్న ఆర్తనాదం వినిపించినప్పుడు ఆ మహాత్ముడు స్వయంగా సాక్షాత్కరిస్తాడు. అటువంటి ఆర్తితో అరిచే

ముముక్షువు కోసమే గురువు వేచివుంటాడు. పిచ్చుక కాలికి దారం కట్టి లాగినట్టు లాక్కుంటాడు తన వద్దకు. మనలను తనవద్దకు లాక్కున్న సద్గురువు మనసాయి.

మనిషి పుట్టుకకు ప్రయోజనం మళ్ళీ పుట్టకుండా ఉండడానికి ఏంచేయాలో అది చేయడం. పుట్టడం లేదు చావడం లేదు, జన్మకర్మలు రెండూ వాస్తవంలో లేనేలేవు అని తెలియడమే సంసారం నుండి ముక్తి. ఆ తెలియడం ఏంచేస్తే తెలుస్తుంది? ఏం చేసినా తెలియదు. ఉద్గ్రంథాలు చదివినా, ఉపన్యాసాలు విన్నా తెలియదు. త్యాగం చెయ్యి యాగం చెయ్యి యోగం చెయ్యి – ఏం చేసినా తెలియదు. భ్రమ తొలగదు. ఇల్లు కాదని కానలకు, కోనలకు వెళ్ళినా తెలియదు. భగవంతుడే స్వయంగా దిగివచ్చి మన ఎదుట నిలిచినా చెప్పినా మనకు తెలియదు. గురువు మాత్రమే ఆ గురుతు తెలుపగలిగినవాడు. కేవలం గురు కృపయే మనలను యీ సంసార చక్రంనుండి విడిపించగలదు. జీవితానికి అర్థం చెప్పగలిగింది పరమార్థం తెలుపగలిగింది గురుకృపమాత్రమే. ఆ కృపారూపమే మనసాయి స్వరూపం. మన కాలికి దారం కట్టి మనల్ని ఎప్పుడో లాగేసుకున్నాడు. కనుకనే యీ సాయిసుధ మనచేతిలో ఉంది.

## సగుణము నిర్గుణము

దేన్ని ఉపాసించాలి, సగుణమా నిర్గుణమా? ఈ చర్చ తెగకుండా సాగుతూనే ఉంటుంది. నిర్గుణం అవ్యక్తం. వ్యక్తమైనది సగుణం, సాకారం. సాకారమై సాక్షాత్కరించిన దానిని నమ్మక, కనిపించని దానిని ఏదో ఎట్లుంటుందో తెలియనిదానిని ఉపాసించవలెననడం అవివేకం. కష్టతరమని గీతలో భగవానుడే స్వయంగా చెప్పినా ఆ కష్టమే యిష్టమని దానినే సాధించేవాళ్ళూ ఉన్నారు. సంతకబీరు నిర్గుణాసక్తుడు. "సంతులు అందరూ చతుర్భుజుని భజిస్తారు. కబీరు అనంతభుజుని స్మరిస్తాడు", అని చెప్పుకున్నాడు. రాయి రప్పలను పూజించేవాళ్ళను కబీరు ఎగతాళి చేస్తాడు. మరి సాయి? ఆయన శిరిడీలోని గుళ్ళన్నీ బాగుచేయించాడు. దారిలోని గుడికి వెళ్ళకుండా తన దర్శనం కొరకు వచ్చిన భక్తులను ఆయన మందలించేవాడు. ఒకసారి నానాసాహెబ్ చందోర్కర్‌నే ఆయన యీ విషయంలో మందలించాడు.

అటువంటి సాయి ఒకసారి ఒక మేజిస్ట్రేటు 'మీది ఏ మతము?' అని అడిగినపుడు 'కబీరు మతము' అని చెప్పాడు. అంటే సాయి తనది నిర్గుణభజనము అని చెబుతున్నాడు. కాని అది అందరికి సాధ్యము కాదని ఆయనకు తెలుసు. ఆ స్థితికి చేరుకునే వరకు సాధకులకు సగుణమే శ్రేయస్కరం. సాకారమైన భగవంతుని భజించడం భక్తులకు సులభం. భక్తసులభుడు భగవంతుడు ఆ సౌలభ్యం కొరకు ఆకారం ధరిస్తాడు. సాయి అటువంటి సాకారమైన నిరాకారబ్రహ్మము. సాకారం కనుక మానుష రూపంలో భక్తులకు దర్శనమిస్తున్నాడు. నిరాకారం కనుక ఆయనకు ఆయనదంటూ పేరు ఊరు లేవు. తల్లిదండ్రులు ఎవరో తెలియదు. ఆయనకు మతంలేదు. ఆయన వయసు తెలియదు. రాముడికి కృష్ణుడికి తల్లిదండ్రులెవరో మనకు తెలుసు. కాని సాయి విషయంలో జనాలకు జనాభాశాఖకు కావలసిన వివరాలేవీ ఎవరికీ తెలియవు.

## సాయికి సమన్లు, మసీదులో మేజిస్ట్రేటు

మేజిస్ట్రేటు మాట ప్రస్తావించుకున్నాం. అదేమిటో యిప్పుడు చెప్పుకుందాం. ఒకసారి సాయికి కోర్టునుండి సమన్సు వచ్చింది. తెచ్చిన కానిస్టేబుల్ భయంభయంగా, 'బాబా యిదిగో మీకు కోర్టు సమన్సు', అని చూపించాడు. 'ఆధునిలో వెయ్యి', అన్నాడు సాయి. కాని అంతటితో ఆగుతుందా? వారంటు జారీ అయింది, బాబాను అరెస్టు చేసి కోర్టులో హాజరు పరచమని. వారంటు యివ్వబోయిన వాణ్ణి తిట్లు తిడుతూ బాబాలేచి పక్కకు వెళ్ళిపోయాడు. ఆయన తిట్లు తిట్లు కాదు, తిట్టింది తనను కాదు అని ఆ వారంటు తెచ్చినవాడికీ తెలుసు. కొందరు పలుకుబడిగల భక్తులు ఒక పిటిషన్ పెట్టుకున్నారు. అశేషమైన భక్తులచే ఆరాధింపబడే బాబాను కోర్టులో హాజరు కావలసిందిగా ఉత్తర్వు చేయతగదు, కేసు విచారించే అధికారిని శిరిడీకి పంపి బాబాను ప్రశ్నించడం భక్తుల అభీష్టం అని. కోర్టు అంగీకరించి జోషి అనే మేజిస్ట్రేటును శిరిడీకి పంపింది, బాబాను ప్రశ్నించేందుకు. మసీదులోపల మసీదు బయట జనం నిండిపోయారు. నిశ్శబ్దం. ఉద్విగ్న వాతావరణం. బాబాను విచారిస్తారట! సామాన్య విషయమా? ఏమవుతుందో? కోర్టు విచారణలో సాధారణంగా అడుగవలసిన ప్రశ్నతో

విచారణ ప్రారంభమయింది. 'మీ పేరు? 'సాయిబాబా అంటారు.' 'తండ్రిపేరు?' 'సాయిబాబా' –'గురువుపేరు? 'వెంకుశా.' 'మీ మతమేది?' 'కబీర్'. 'కులం?' 'పరమాత్మ'. 'వయసు?' 'లక్షల ఏళ్ళు.'

సాయిబాబా ఆయన పేరు కాదు. శిరిడీలో అడుగుపెడుతుండగా మాల్సాపతి ఆయన్ను 'సాయీ' అంటూ పిలిచాడు, ఆయనెవరో తెలియకుండానే, తనకు తెలియకుండా తననోట పలికినపేరు. తండ్రిపేరు అడిగితే మళ్ళీ అదే పేరు చెప్పాడు. పేరులేని సాయికి పేరులేని తండ్రి! 'ఆత్మైవ పుత్రనామాసి'. లేక, క్రీస్తులాగా 'నేనూ నా తండ్రి ఒకరే' అంటున్నాడా? (ఆత్మయే (నేనే) పుత్రుడనబడుతున్నాను) పరమాత్మకు తండ్రి ఎవరు? వయసు లక్షల ఏళ్ళు. అనాద్యంతవంతమైన ఆత్మకు వయసేమిటి?

## కబీరు మతం

ఇక తనమతం కబీర్ అట. అటువంటి మతం ఏదీ లేదు. పోనీ కబీర్ మతస్థాపకుడా? ఆయన ఏ కొత్త మతానికి ప్రవక్త కాదు. ఆయనకు ఉన్న మతాలను అనుసరించవలసిన అవసరం కానీ, కొత్త మతాన్ని స్థాపించవలసిన అవసరంకానీ లేదు. కబీర్ కూడా సాయి వలెనో ముస్లిమో హిందువో తెలియదు. ఇద్దరికీ మతంతో పనిలేదు. పుట్టించినవాడికి మతంలేదు. హిందువులకొక సృష్టికర్త ముస్లిములకు మరొక సృష్టికర్త ఉండడు. అందరినీ సృష్టించిన వాడొకడే. 'సబ్‌కా మాలిక్ ఏక్'. సాయి కబీర్‌వలెనే నిర్గుణోపాసకుడే. సదా ఆత్మ సంధానంలో మగ్నమై ఉండేవాడు. కాని కబీరు వలె సగుణోపాసనను విగ్రహారాధనను నిందించలేదు. అద్వైతం అందరికీ కాదు. కబీరు సాయివంటి సిద్ధులకు మాత్రమే సాధ్యం. సామాన్య లోకానికి సాకారమైన దైవం కావలె. ఇది తెలిసిన సాయి అందరికి అద్వైతబోధ చేయలేదు. ఆ స్థితికి, అద్వయ– సాక్షాత్కారానికి చేయవలసిన ఉపాసన చాలా ఉంది. అదే చెప్పి చేయించాడు సాయి.

కబీరు సిద్ధుడు. కాని సాయి గురువుకూడా. గురువుకు గురుతర బాధ్యత. సిద్ధుడు సుఖంగా ఆనందంగా ఉంటాడు. గురువుకు భక్తుల బాధ్యత అదనం.

## గురువు వెంకుశా

గురువుకైనా మతంతో పనిలేదు కానీ, గురువు తప్పక అవసరం. వెంకుశా తనగురువని సాయి చెప్పుకున్నాడు. ఈ వెంకుశా అసలుపేరు

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Saisudha**

* * *